# బైబిలు యొక్క ప్రభావం

బైబిలు బోధ శక్తివంతమైన ప్రభావాన్ని కలిగి ఉంటుంది. అలాటి ప్రభావము సమ్మతింపజేయు ప్రభావ (యుద్ధ విజయంవలన కలిగినది కాదు) ఫలితమై ఉంది. అవి ప్రాచీన బైబిలు ప్రవచన విషయాలైయున్నాయి. అధిక సంఖ్యాకులు మార్చబడినా, క్రైస్తవ్యం యొక్క ఉద్దేశం సంఖ్యను లెక్కించడం కాదు. దాని ప్రధాన ఉద్దేశము జనులను ఆత్మ సంబంధంగాను, నైతికంగాను ప్రభావితం చేస్తూ క్రొత్త జన్మ జీవితాలను ఫలింపజేయడమే.

## దయా హృదయంగల ఉపచారం

మంచి సమరయుని కథలో, పరదేశీయులను సహా ప్రేమించి సహాయం చేయ వలసినదిగా ప్రభువు బోధించాడు. ఈ విధంగా ప్రజలందరిని అన్నదమ్ములుగా చేసి, సకల మానవులను దయా హృదయముతో చూడాలనే తన చిత్తాన్ని ఆయన దాఖలు చేయించాడు.

### పిల్లలు

ఆయన ఎంత తీరిక లేకుండా ఉన్నా, తన చేతులతో బిడ్డలను యేసు ఎత్తుకున్నాడు. చిన్న బిడ్డల పక్షంగా ఉన్న ఆయన కార్యములు ఆయన తత్వము కోట్లకొలది జనులమీద తన ప్రభావాన్ని కనుపరచింది. క్రైస్తవ్యాన్ని అంగీకరించినవారేమి – యితరులు కూడా – చిన్న బిడ్డలపై అశ్రద్ధ అనే క్రూరత్వాన్ని, అమానుష్యత్వాన్ని చూడనారంభించారు. అలాటి అభ్యాసాలకు వ్యతిరేకంగా ఉపదేశించడానికి ఆరంభించి, వాటిని మార్చడానికి పూనుకున్నారు. ప్రభువైన యేసు శిశువుగాను, చిన్న బిడ్డగాను జీవితంలోని ఆ కాలాలను పవిత్రపరచడానికి జీవించాడని బోధింపబడింది. జీవితం యొక్క ప్రాశస్త్యాన్ని గూర్చిన యేసు బోధ అనే పులిపిండి చక్రవర్తి రాజనగరును తాకింది; మరియు ఇరవై శతాబ్దాల తరువాత, ఆ పులిపిండి యింకను శక్తివంతమైయుంది. క్రైస్తవులు కాని కోట్లకొలదిమంది కూడా – పిల్లలను నిరాదరించడంపట్ల తమ దిగులును వ్యక్తపరచారు.

### స్త్రీలు

ప్రభువు యొక్క పనిలో స్త్రీలు పాలుగలవారైయున్నారు. ఆయన వారి సహాయాన్ని స్వీకరించాడు, మరియు వారి హక్కులను ఆయన కాపాడాడు – అనేవి ప్రపంచ చరిత్రలో గొప్ప ప్రభావం కలిగియున్నాయి. ప్రాచీన కాలంలో స్త్రీ యొక్క పరిస్థితి బానిసకంటె కొంచెం మెరుగుగా మాత్రమే ఉండేది. వివాహమైతే ఆమె తన భర్త యొక్క ఆస్తిగా మారిపోయేది; వివాహం కాకపోతే, ఆమె పురుషుని ఆట వస్తువు లేదా బానిసయే గాని వానితో ఎన్నడు సమానం కాదు.

గొప్పవారిలో కూడా స్త్రీలపట్ల సందేహాస్పదమైన అనుమానం ఉండేది. విస్తారమైన సిసిరో రచనలలో అతనికి తల్లి అనేది ఉందా అనేది ఎవ్వరికీ తెలియదు. మహానీయమైన యుగంలోని రచనలన్నిటిలో కంటే క్రొత్త నిబంధన ఎక్కువమంది స్త్రీలను పేరుతో పిలిచి గౌరవించింది. విశ్వాస భ్రష్టుడైన జూలియన్ చక్రవర్తి యొక్క ట్యూటర్, లిబానియస్ అనే ఒక క్రైస్తవేతర జ్ఞాని, అంతుసా అనే ఒక క్రైస్తవ తల్లిని చూచి, “ఈ క్రైస్తవ స్త్రీలు ఎంత గొప్పవారు!” అని ఆశ్చర్యపోయాడట. కనీసం క్రీస్తును కూడా స్వీకరించని కోట్లకొలది మంది, స్త్రీ యొక్క విలువనుగూర్చిన ఆయన ఉపదేశాలను అంగీకరింప వచ్చారు.

### వివాహము, గృహము

బైబిలును భక్తితో గౌరవించని జనము మధ్య వివాహము యొక్క పవిత్రత, దాని ప్రాముఖ్యత బహు తేలికగా ఆలోచింపబడుతుంది. గృహము, వివాహము అనేవి రోమీయులచే తృణీకరించబడ్డాయి. వివాహమనేది ఎంత తరచుగా తృణీకరింపబడేదంటే, కుటుంబ జంట యొక్క పతనం దేశానికి వినాశనకరంగా మారుతున్నందున అవివాహితులకు ఆగస్టస్ పన్నులు విధించాడు. వివాహితులైన వారి మధ్య కూడా – ఏ జనముకైనా బలమును మహిమ కలిగిన నీతి జీవితం అంతగా కన్పించేది కాదు. పైగా, ఒక రచయిత చెప్పినట్లు, “ఎంత ఆలస్యంగా అవి వహించబడతాయో అంత సులభంగా వివాహ బంధాలు ఊడిపోతాయి.” నిజ దేవుని ఎరుగని రోమీయుల మధ్య విడాకులు ఎంత తరచుగా జరుగుతాయో, క్రైస్తవ దేశంగా ఆరంభమైన అమెరికాలో కూడా అంతే తరచుగా విడాకులు జరుగుతాయి. క్రీస్తును నమ్మకంగా అనుసరించేవారిలో కుటుంబ బాంధవ్యం దృఢంగా నిలుస్తుంది, వివాహపు ప్రమాణాల యొక్క పవిత్రత నిర్వహింపబడుతుంది.

### పేదలు, రోగులు

రోము గ్రీసుల మతంగాని, తత్వంగాని, పేదలను ఆదరించడానికి మొగ్గు చూపలేదు. వారు ఆరాధించిన దేవతలను క్రూరమైన రూపంలో చిత్రించారు. విగ్రహారాధనా దేశాల్లో ఉదార బుద్ధిగల సంస్థలు వారికి తెలియవు.

“పేదవానిని తిరస్కారముతో తరిమివేయకుండ అంత అధమ స్థితిలోనికి నిన్ను నీవు ఎలా దిగజార్చుకోగలవు?” అని ధనవంతులైన రోమీయులు ఒకనితోనొకడు అనుకుంటాడు. బిక్షగాళ్ల గుంపులు అప్పుడప్పుడు రోములో భిక్షం పొందుతారు, అయితే

తీవ్రమైన నిరాదరణతోనే వారు దాన్ని పొందుతారు. దానికి భిన్నంగా, క్రైస్తవులైతే ఆ భిక్షగాంద్రలోను, బాధింపబడినవారిలోను దేవుని స్వరూపాన్ని చూచి, నిస్సహాయులకు సహాయపడి విగ్రహారాధకుల యొక్క మన్ననలను పొందారు. మానవ హక్కులపై క్రైస్తవ ప్రభావాన్ని సందేహవాదులు తక్కువ చేయాలనుకున్నా, ఈ హక్కులు క్రైస్తవ్యంతో కూడ ముడిపడి వెళ్లుతూ ఉంటాయి.

పైగా, ఆహారములేక బాధపడుతున్న వారిపట్ల క్రీస్తుకున్న కనికరము నవ సమాజాల్లో ప్రతిఫలింపజేయబడుతుంది. అది ఆయా శిష్యుల మధ్య సత్యమై ఉండడం మాత్రమే గాక, క్రైస్తవులు కాని కోట్లాదిమంది జనులలో సహితం నిజమైయుంది. క్రైస్తవేతరులైన జన సమూహాలు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా గాని, బైబిలు ఉపదేశంచే కనికరముగల కార్యాలు చేయడానికి వారి హృదయాలు శ్రద్ధ కలిగేలా ప్రేరేపించబడ్డాయి.

### ఇతరుల ఆనందం కొరకు చేయు యుద్ధం

మనుష్యులతో గాని, మృగములతో గాని మనిషి పోరాడడం అనే కౄరమైన ఆటచే వినోదం చెందే నీతిమాలిన బుద్ధి సంతోషపడుతూ ఉండేది. అలాటి క్రూరమైన అమానుష్యత్వాన్ని నిలిపివేయడంలో క్రైస్తవ్యం చూపిన ప్రభావం అగ్రగణ్యమైంది.

### బానిసత్వం

క్రీస్తు ప్రభువు భూమిమీద జీవించిన దినాల్లో, రోమా సామ్రాజ్యం ఆరుకోట్ల స్వతంత్రులైన మనుష్యులతోను, ఆరుకోట్ల బానిసలతోను కూడియుంది. బానిసలుగా చేయబడిన మనుష్యులను భూములు లేక జంతువులకంటె తక్కువగా చూచారు. దున్నే ఎద్దును చంపినవానికి మరణ శిక్ష విధింపబడాలని రోమా చట్టం కోరింది, కాని బానిసను చంపినవానికి కాదు. ప్రజలయొక్క వినోదం కొరకు పదివేలమంది బానిసలు రంగ స్థలమందు పోరాడేలా ట్రేజన్ చక్రవర్తి బలవంతం చేశాడు.

క్రైస్తవ్యం ఏ విప్లవాన్ని ప్రకటింపకపోయినా, "పక్షపాతంలేని న్యాయము, తన్ను తానే ఉపేక్షించుకొనిన ప్రేమ, సహోదరత్వపు సమానత్వం అనే బలముచేత బానిసత్వం బలహీనపరచబడింది" అని చరిత్ర దాఖలు చేసింది. సార్వత్రిక సహోదరత్వమనే గొప్ప బోధ ద్వేషింపదగిన బానిసత్వమనే చెట్టు వేరున ఉంచబడిన గొడ్డలికి పోల్చబడింది. నాగరికమైన ప్రతి దేశములో బానిసలు, యజమానులనేవారు ఇప్పుడు లేరు.

### యుద్ధము

సార్వత్రిక సహోదరత్వమనే క్రైస్తవ్యం యొక్క బోధను సకల దేశములు అంగీకరించి నట్లయితే, యుద్ధాలు పూర్తిగా అంతరించిపోతాయి. సహోదర భావంతో మానవాళి జీవించడంలో సఫలం కాకపోయినా, క్రైస్తవ్యం ఎక్కడ విస్తరిస్తుందో అక్కడ యుద్ధం కొరకైన వాంఛ తగ్గిపోతుంది. జయ కాంక్ష కలిగిన యుద్ధాలు తమను తాము క్రీస్తుకు అర్పించుకున్నవారితో ఆరంభం కాలేదు. యుద్ధ భీతులను కూడా తగ్గించడానికి క్రైస్తవ్యం సహాయకారిగా ఉంది. క్రైస్తవులని చెప్పుకొనేవారిచేత యుద్ధ ఖైదీలకు ఎక్కువ మర్యాద

చూపబడింది. తరచుగా యుద్ధమాడని దేశాలకు భద్రత యివ్వబడింది. ప్రాచీన కాలములో ఎవదూ కల కననంతగా గాయపడిన సిపాయిలకు చూపెడి శ్రద్ధ, ఉపచారము అనేవి ఆచరణలో ఉన్నాయి. క్రైస్తవ మతాన్ని అనుసరించని వారిలో కూడా యేసు యొక్క మానవత్వపు ధోరణి బాగా పని చేసింది.

సమాధానకర్త అనుచరులు యుద్ధాలకు కారణమన్న నింద ఒక్కటే చాలు వారు తమ నాయకుని నియమాలనుండి వైదొలగారు అనడానికి.

## బహు దేవతారాధన క్షీణించడం

చక్రవర్తి అతి నీచ కార్యాలను చేసినవాడైనా సరే, అతణ్ణి ఆరాధించడం సాధారణ ధర్మంగా ఉండేది. నైతికంగా దేవతలనబడేవి సైతం చక్రవర్తులను ఏమీ తీసిపోలేదు. అందువలన, బహు దేవతారాధన సంపూర్ణంగా అవినీతితో కూడినవై యున్నాయనడంలో ఆశ్చర్యంలేదు. యథార్థం కాని దేవతలను ఆరాధించే జన సమూహాలు క్రైస్తవులుగా మార్పు చెందినప్పుడు, ఆ దేవతా ఆరాధనలు తగ్గిపోవడం, దేవతాలయాలు విడిచి పెట్టబడడం అనేవి సహజంగా జరుగుతాయి.

## సాధారణమైన సత్ప్రవర్తన

సంవత్సరాల తరబడి, బైబిలు ఉపదేశాలను వ్యతిరేకించేవారు అవినీతులను బోధించారు, వారు ఏమి బోధించారో దానిని ఆచరించారు. “నాస్తికత్వం ఒక దుర్మార్గుని మంచివానిగా చేయలేదు.” దానికి భిన్నంగా, క్రైస్తవ్యాన్ని నమ్మినవారు, దుర్గుణాలనుండి నైతిక జీవిత విధానానికి క్రమబద్ధంగా మారుతారు. బైబిలు ఉపదేశాలు తప్పకుండా నైతిక ప్రమాణాలను పెంచుతాయి.

## పనియందలి గౌరవం

కాయకష్టం చేసికొనడం ఒకప్పుడు ఆత్మ గౌరవంగల మనుష్యుల అంతస్థుకు తక్కువగా భావింపబడేది. అది కేవలం బానిసలకు సంబంధించిందిగా భావింపబడేది. కూలిపని అగౌరవమైనదని ప్లాటో, అరిస్టాటిల్ బోధించారు. తన స్నేహితునికి సహాయం చేయడానికని తోటపని చేసినందుకు ఒక సెనెటర్‌ను ఆగస్టస్ (ఔగుస్తు) ఒకప్పుడు చంపివేయించాడు. ఏదియెలాగున్నా, యేసు యొక్క వడ్రంగపు పని, పౌలు యొక్క దేరాలు కుట్టడం, పని “బానిసత్వపు చిహ్నం” కాదని కష్టించే మనుష్యులను గ్రహింపచేశాయి. పనిలోని హుందాతనం గౌరవించబడింది. క్రైస్తవులు కాని వారి మధ్య కూడా నేడు ఈ విషయం గుర్తించబడింది. క్రైస్తవ్యమనేది నైతిక, ఆత్మ సంబంధమైన లోకాన్ని మాత్రమే గాక, ఆచరణకు సంబంధించిన లోకాన్ని కూడా మనస్సు కరుగునట్లు చేసింది.

## జీవితం పట్ల మనోభావాలు

బైబిలునందు విశ్వాసంలేని జనులు జీవితాన్ని నిరీక్షణ లేనిదిగా చూస్తారు. బెర్

ట్రాండ్ రసల్ యొక్క దృక్పథం విరక్తి చెందినట్టు కన్పిస్తుంది:

> మనం జీవించే ఈ లోకం గందరగోళము మరియు ఆకస్మిక సంభవమని అర్థం చేసికోవచ్చు; కాని యిది ఉద్దేశపూర్వకముగా చేయబడినదైయుంటే, అది పిశాచము యొక్క ఉద్దేశమైయుండాలి. నావరకు, ఆకస్మిక సంభవమే తక్కువ బాధగాను, చూపునకు న్యాయమైన సిద్ధాంతంగాను నేను కనుగొన్నాను.[1]

లాక్రిటన్ అనే ఒక పండితుడు "అంధకారంలోని దీర్ఘ పోరాటమని" జీవితాన్ని వర్ణించాడు.[2] ఈలాటి మనోభావాలను పంచుకునేవారు తాము భూమిమీద ఎందుకు జీవిస్తున్నారో వారికి తెలియదు. కొందరికైతే ఆత్మహత్య సంతోషకరమైన ఆలోచనగా తోస్తుంది. ఈ జీవితం యొక్క ఉద్దేశానికి సంబంధించి, అవిశ్వాసులు వ్యర్థమైన తత్వాలను మాత్రమే చెప్తుతారు. శూన్యమైన ఆకాశంనుండి ఆత్మలేని భూమిని వెలిగించడానికి ప్రకాశించే సూర్యుని చూచేదానిలోనే ఒంటరిగా వారు వదలిపెట్టబడ్డారు, నిరాశ రాజ్యం వారిది.

ప్రశ్నించేవాడికి అయోమయ తాత్వికుడు యివ్వగల ఒకే ప్రోత్సాహం "తెలిసికోలేని దానిగూర్చి ఆలోచించు"మని చెప్పడమే. దానికి భిన్నంగా, విశ్వాసులు భావి కాలమందు కలుగబోయే మేలుల దృష్ట్యా ఉద్దేశపూర్వకమైన సేవచేస్తూ, ఆనందం, ఆదరణలతో నింపబడియుంటారు.

## మరణంపట్ల మనోభావాలు

మరణాన్ని గూర్చి లెక్కించడం అవిశ్వాసులు బహు దుర్భరమైన స్థితిలో నిలిచి యుంటారు. "నిర్వాణమనే చల్లని మత్తుతో వేదింపబడుతున్న తన హృదయాన్ని స్పర్శలేకుండా చేసికోవాలని" లూక్రిటియస్ కోరాడు. మరొకడు యిలా అన్నాడు:

> క్రీస్తు పాద సన్నిధిని యింకా మ్రొక్కేవారికి గతించుచున్న కాలము యొక్క మనో వ్యథ తెలియదు, ఒంటరితనము యొక్క అపరిమితమైన బాధగాని, లేకుండా పోతామేమోననే భయంగాని ఉండదు. వారు తమ మార్గంలో ధైర్యముగాను నెమ్మదిగాను పోతారు. ప్రకాశమానమైన వారి భ్రమను అనుభవించడానికి నేను నా జీవితాన్ని యిస్తాను, ... ఈ విశ్వాసాన్ని విడిచిపెట్టి ఏదోయొక దానిని, ఏదో యొక నిరీక్షణను, ఏదో అమరత్వాన్ని ఆశ్రయించి సేదదీర్చుకొనడానికి ఏదీలేదు. నిత్యము ప్రకాశించే క్రీస్తుయొక్క వ్యక్తిత్వానికి వేరుగా ప్రతిదీ భీతియు అంధకారమునైయున్నది.

వాల్టేర్, డేవిడ్ హ్యూమ్, థామస్ పయిన్‌వంటి అవిశ్వాసుల యొక్క మరణ పడకయందు వారి రియాక్షన్స్‌ను "భయంకరమైన" అనే ఒకే పదంతో వర్ణించవచ్చు. పౌలు, యోహాను, పాలికార్పులవంటి[3] నమ్మకమైన విశ్వాసులు తమ చివరి దినాలకు చేరుకున్నప్పుడు, వారు సంతోషంగాను, మనోహరంగాను ఉండియుండాలి. మరణ సమయంలో బంగారుకంటే ప్రశస్తమైన ప్రభావాన్ని క్రైస్తవ్యం కనుపరచుతుంది.

## క్రైస్తవ్యానికి ఫలితం

క్రైస్తవ్యం యొక్క ప్రధానమైన ఉద్దేశం పాపులను పరిశుద్ధులుగా మార్చడం.

ఏదియెలాగున్నా ఆ ప్రధానమైన ఉద్దేశంతో కొన్ని ప్రయోజనకరమైన సంబంధిత కార్యాలు వచ్చాయి.

**విద్య**

విద్యారంగంలో క్రైస్తవ్యము బ్రహ్మాండమైన ప్రభావాన్ని కనుపరచింది. క్రీ.శ. 1550, 1700 మధ్య యూరప్‌లో ఇరవై విశ్వ విద్యాలయాలు – అన్నీ బైబిలు విశ్వాసుల ద్వారానే స్థాపించబడ్డాయి. అమెరికాలో, ప్రతి గొప్ప విశ్వ విద్యాలయాన్ని మత విశ్వాసులే స్థాపించారు. అవిశ్వాసులు వీటిలోనికి జొరబడ్డారనేది విషాదకరమే. అయితే పాఠశాలలను ప్రారంభించిన క్రైస్తవ్యము యొక్క ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయకూడదు. లోకమంతటిలో బైబిలు ఎక్కడ విరివిగా ప్రకటింపబడుతుందో, అక్కడ విద్యార్థుల సంఖ్య ఎక్కువగానే ఉంది.

**సాహిత్యం**

మంచి సాహిత్యంమీద అత్యధికమైన బైబిలు ప్రభావం ఎంతటి ప్రాముఖ్యమైన ప్రభావాన్ని కనుపరచినట్టు చెప్పబడిందంటే, బైబిలు యితర గ్రంథాలలో తళ తళలాడు నటువంటి స్వచ్ఛమైన నీటివంటిదని చెప్పబడింది. బైబిలు యొక్క శ్రేష్ఠతకు నాలుగు సాహిత్య లక్షణాలు పేర్కొనబడ్డాయి: వెరైటీ, పవర్, యూనివర్సాలిటి, బ్యూటీ అనేవి. "లేఖనముల ప్రభావమనే బంగారు తాడు" అందులో అధిక భాగం చక్కని సూత్రంతో అల్లబడింది. అది కేవలం అలంకారికమైన ప్రచురణ కాదు. "అత్యవసరమైన భాగం చక్కగా వస్త్రాల మడతగా చుట్టబడి ఉంది. దానిని విప్పేందుకు ప్రయత్నిస్తే మొత్తం అంతా నాశనమౌతుంది."

**సంగీతము**

అనేక గొప్ప పాటలు బైబిలుచే ప్రేరేపించబడ్డాయి. వాటిలో కొన్ని ఈ క్రింద యివ్వబడ్డాయి: "Fairest Lord Jesus," "Joy to the World," "Hark the Herald Angels Sing," "Oh Love that Will Not Let Me Go," "Tell Me the Old, Old Story," "Were You There When They Crucified My Lord?"

**కళ**

ప్రపంచంలో కళా నిధులుగా భావింపబడుతున్న గొప్ప చిత్ర లేఖనాలు బైబిలు అంశాలమీద ఆధారపడినవే. వాటిలో బహు ప్రఖ్యాతిగాంచినవి: లియోనార్డో డ విన్సీ యొక్క "ది లాస్ట్ సప్పర్," రాఫెల్స్ యొక్క "ది సిస్‌టైన్ మడోన్నా," వాన్ డైక్ యొక్క "క్రైస్ట్ అండ్ ద ట్రిబ్యూట్ మనీ," మరియు రిమ్ బ్రాండ్ యొక్క "ద ప్రాడిగల్ సన్" అనేవి.

## మారిన లోకము

క్రైస్తవ్యమనే పులిపిండి ఎక్కడ వ్యాపించిందో, ప్రశ్నే లేకుండ, అక్కడ నైతిక, ఆత్మ సంబంధమైన లోకం మార్పుచెందింది. బైబిలు యొక్క ఏ అద్భుతంకంటెను అంతగా

జరిగిన మార్పే గొప్ప అద్భుతంగా భావించబడుతుంది. "చదువులేని గలిలయ" వడ్రంగి దేవుని గూర్చిన తెలివి లేక జ్ఞానం భూమియందంతట చుట్టివచ్చేలా చేసినదానికంటే కేవలం ఒక నరుడు మహా సముద్రాన్ని కలిగించాడనేది అసంభవం కాకపోవచ్చు. జెనో, ప్లాటో, సోక్రటీస్, యింకా అనేకులు ఆచరణ యోగ్యమైన ఉపదేశాలను ఎదుట ఉంచాలని వ్యర్థంగా ప్రయాసపడ్డారు, కాని లోకానికి యేసు నూతన మార్గాన్ని బోధించి స్థాపించాడు.

పురాతన కాలపువారికి ఏది అసాధ్యంగా ఉండిపోయిందో, క్రైస్తవ్యం దాన్ని సాధించడం మరొక ఆశ్చర్యపరచే కార్యమైయుంది: అనేక మంది జనములను ఒక మతంలో ఏకం చేయడం. "ఆసియా, ఐరోపా, లిబియాలో ఉన్న గ్రీకులు, అనాగరికులు ఒకే మత నియమంలో ఏకమౌతారని ఊహించే మనిషి బహు బలహీనుడైయుండాలని" సెల్సస్ అన్నాడు.

క్రైస్తవ్యం యొక్క విస్తారమైన వివిధమైన ప్రభావాన్ని గూర్చిన ఆలోచన ప్రతి మానవ వివరణ సరిపోయినట్టు చేస్తుంది. ఏ పండితునికంటెను క్రైస్తవ్యము యొక్క అభివృద్ధిని గూర్చిన వాస్తవాలు ఎక్కువగా ఎరిగిన ఎడ్వర్డ్ గిబ్బన్ అనే అవిశ్వాసియైన చరిత్రకారుడు, ఆ అభివృద్ధి మానవ కారణాలకు ఆరోపించేలా బలవంతపెట్టబడ్డాడు. ఆసక్తి, రాబోవు జీవిత సిద్ధాంతము, చెప్పుకున్న అద్భుత శక్తి, పవిత్రమైన నీతి సూత్రాలు, క్రమశిక్షణ అనే అయిదింటిని అతడు పేర్కొన్నాడు. ఏదియెలాగున్నా, యివన్నీ క్రీస్తు అవతరించక ముందే ఉన్నాయి. క్రైస్తవ్యం యొక్క ఏకైక విస్తరణకును, దాని ప్రభావానికిని ఈ అయిదు చాలిన వివరణగా ఉండడంలో లోపిస్తాయి. యేసు దేవత్వాన్ని ఆరోపించకుండ చేసే వివరణగా అవి కన్పిస్తాయి. "రోమా ప్రపంచంలో ఆచరణలో ఉన్న పలు విధములైన ఆరాధనా పద్ధతులు, సమానంగా నిజమని జనులచే భావించబడ్డాయి, తాత్వికులచే సమానంగా అబద్ధమని; న్యాయాధిపతులచే సమానంగా నిష్ప్రయోజనమని భావించ బడ్డాయి" అని అదే చరిత్రకారుడు అన్నాడు.[4]

క్రైస్తవ్యాన్ని గూర్చిన అవిశ్వాసులు ఏమి అన్నా, బైబిలు బోధవలన లోకంలోనికి తేబడ్డ గొప్ప ఉపకారాలు వారు అనుదినం అనుభవిస్తునే ఉన్నారు. నాస్తికత్వాన్ని ముందుకు తేవాలన్న ధ్యేయంతో, వారిని వారి కుటుంబాలను దీవించే దానిని నాశనం చేయడానికి తమ శక్తినంతా వినియోగిస్తున్నారు.

## ముగింపు

జీవితంలో దాదాపు ప్రతి ఏరియాను బైబిలు బోధ ప్రభావితం చేస్తుంది. అనేక దూరాలను, సంవత్సరాలను దాటిన బైబిలు విస్తరణ అది మానవ నిర్మిత గ్రంథంకంటె అధికమైనదని నిరూపిస్తుంది. బైబిలు ప్రభావ నిరూపణ అది దైవ ప్రేరిత గ్రంథమని రుజువు చేస్తుంది.

---

సూచనలు

[1]Bertrand Russell, *Why I Am Not a Christian* (New York: Simon and Schuster, 1957), 93. [2]Lucretius, *On The Nature of Things*, quoted in John Bartlett, ***Bartlett's***

*Familiar Quotations*, 16th ed., ed. Justin Kaplan (Boston: Little, Brown and Co., 1992), 89. [3]స్ముర్నలోని ఆది క్రైస్తవుల మధ్య పాలికార్పు ఒక నాయకుడు. ఆసియాలోని ఏడు సంఘాలలో స్ముర్న ఒకటి. అక్కడ అతడు స్థానిక సంఘంలోని పెద్దయై ఉండవచ్చు. ప్రకటన 2లో పాలికార్పు క్రైస్తవ హతసాక్షియైన మరణం చిత్రించబడింది (మార్చి ట్రూత్ ఫర్ టుడే 1999) సంచికలో: 34–35. [4]Edward Gibbon, *The History of the Decline and Fall of the Roman Empire*, quoted in Bartlett, 340.